నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం
10 ఏప్రిల్
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

## ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే ఏడాది
# అడ్మిషన్లు ఎక్కువగా ఉండాలి

**మండల విద్యాశాఖ అధికారులను. ఆదేశించిన పల్నాడు కలెక్టర్**

**నరసరావుపేట, మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలో రానునున్న విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ గతంలో కంటే ఎక్కువగా ఉండాలని, జిల్లా కలెక్టర్ శ్రీ.పి.అరుణ బాబు అన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని పి.జి.ఆర్.యస్ హాలులో మండల విద్యా శాఖాధికారులు, ఐ.సి.డి.యస్ సూపేర్వైజర్స్ లతో విద్యా శాఖ ఆద్వర్యములో ప్రభుత పాటశాలలో అడ్మిషన్స్ పై సమీక్ష సమావేశం నివహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరములకన్నా 2025- 2026 స్సంవత్సరములో ప్రభుత్వ పాటశాలలో అడ్మిషన్స్ పెరిగేల చర్యలు తీసుకోవాలన్నారు. అనగన్ వాడీ కేంద్రాలలో సుమారుగా 8517 0-6 సంవత్సరములు ఉన్న పిల్లలు ఉన్నారని వారిని అందరని పి.పి.2 నుండి 1 వ తరగతిలో చేర్పించేలా అడ్మిషన్స్ వంద శాతం పూర్తి చేయాలన్నారు. వేసవి శేలవుల ద్రష్ట్యా పాటశాలలు మూసే నాటికి సమావేశాలు నిర్వహింసుకొని లక్ష్యాలను నిర్దేశించుకో వలన్నారు. ఐ.సి.డి.యస్ సిబ్బంది పిల్లల అడ్మిషన్స్ విసయములో సహకారం అందించాలన్నారు. అదే విధముగా బాల ఆధార యాప్ లో పండింగ్ లో ఉన్న పిల్ల ఆధార్ వివరాలు త్వరితగతిన అప్లోడ్ చేయాలన్నారు. మదర్ అదార్ లో తప్పులను సరిచేయాలన్నారు. ఆధార్ లేకుండా బర్త్ సర్టిఫికేట్ లు ఉన్న వారికి వెంటనే ఆధార్ కార్డులు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ జి,ఓ 117 అమలులో వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించేలా చూడాలన్నారు. జిల్లా విద్యా శాకాదికారి చ్నంద్ర కళ మాట్లాడుతూ జిల్లాలో 2031 అంగన్ వాడీ కేంద్రాలలో 8517 మంది పిల్లలు ఉన్నారన్నారు. పదో తరగతి పరీక్షలు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల తో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా నిర్వహిచడం జ్జరిగిందన్నారు. స్పాట్ వాల్యు ఎషన్ బాగా జరిగిందన్నారు., ఐ.సి.డి.యస్ పే.డి. ఉమా దేవి, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి ఘాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం ఈ నెల్ 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు 15 రోజుల పాటు నిరహించానున్న 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు ( పోషణ్ పఖ్వాడా) పైన గోడ ప్రతిని ఆవిష్కరించారు.






# ఐదు ఎకరాల్లో సీఎం చంద్రబాబు ఇల్లు

- భూమి పూజ చేసిన సీఎం దంపతులకు
- ప్రస్తుతం ఉండవల్లిలో అద్దెకు ఉంటున్న సీఎం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గత ఏడాది డిసెంబరులో స్థానిక రైతుల నుంచి ఐదు ఎకరాల భూమిని కొనుగోలు చేసిన సీఎం చంద్రబాబు బుధవారం భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించార రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు సొంత ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. వెలగపూడిలోని ఏపీ సెక్రటేరియట్ కు సమీపంలో సుమారు ఐదు ఎకరాల స్థలంలో సీఎం చంద్రబాబు సొంత ఇంటిని నిర్మించుకుంటున్నారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలోని ఉండవల్లిలో అద్దె ఇంట్లో నివసిస్తున్న చంద్రబాబు కుటుంబం అమరావతిలో సొంత ఇల్లు నిర్మించుకోవాలని నిర్ణయించుకున్నారు. దీంతో గత ఏడాది డిసెంబరులో స్థానిక రైతుల నుంచి ఐదు ఎకరాల భూమిని కొనుగోలు చేసిన సీఎం చంద్రబాబు బుధవారం భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. రాజధాని అమరావతితోపాటు తన సొంత ఇంటిని నిర్మించాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. వెలగపూడి సచివాలయం వెనుక భాగాన ఈ9 రోడ్డుకు ఆనుకుని ఆయన సొంత ఇంటిని నిర్మిస్తున్నారు. సుమారు ఐదు ఎకరాల స్థలంలో ఇల్లు కోసం 1,455 చదరపు గజాల స్థలాన్ని కేటాయించారు. జీ ప్లస్ 1లో చంద్రబాబు ఇల్లు నిర్మించనున్నారు. ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేసి, ఉండవిల్లిలోని అద్దె ఇంటి నుంచి ఇక్కడి షిప్ట్ అవ్వాలని సీఎం ప్లాన్ చేస్తున్నారు. బుధవారం నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమానికి చంద్రబాబుతోపాటు సతీమణి నారా భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్ హాజరయ్యారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సమీప బంధువులను మాత్రమే ఆహ్వానించారు. కాగా, చంద్రబాబుకు ఇప్పటికే హైదరాబాద్ లో సొంత ఇల్లు ఉంది. సొంత గ్రామం నారావారిపల్లెలో వారసత్వంగా వచ్చిన ఇంటితోపాటు కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురంలో మరో ఇంటిని సీఎం చంద్రబాబు నిర్మిస్తున్నారు. రాజధానిలో ఇప్పటివరకు సొంత ఇల్లు లేకపోవడంతో ప్రతిపక్షం ఆయనపై విమర్శలు చేసేది. మాజీ సీఎం జగన్ కు రాజధానిలో ఇల్లు ఉందని, సీఎం చంద్రబాబు హైదరాబాద్ నుంచి రాకపోకలు సాగిస్తున్నారని ఆరోపించేది. అయితే ఇప్పుడు సొంత ఇంటిని నిర్మించుకోవడం ద్వారా వైసీపీ విమర్శలకు చంద్రబాబు చెక్ చెబుతున్నారని అంటున్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై
# కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు**

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పోలీస్, రెవెన్యూ, గనుల శాఖలకు **మిగతా 3వ పేజీలో**





# బియ్యంతో పాటు పప్పు ధాన్యాలు సరఫరా

**పౌరసరఫరాల శాఖ నిర్ణయం - వివరాలు సేకరించిన ప్రభుత్వం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు బియ్యం తో పాటు పప్పు (చిరు) ధాన్యాలు సరఫరా చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు గతంలోనే అధికారుల నుంచి వివరాలు సేకరించిన పౌరసరఫరాల శాఖ మంత్రి **మిగతా 3వ పేజీలో**

# అనధికార మాంస వ్యర్థాల తరలింపుదారులపై కఠిన చర్యలు

- నేటి దినపత్రిక సూర్య కథనంపై స్పందించిన నగర కమిషనర్
- నగరంలో అనుమతి లేని వారు చికెన్, మటన్ వ్యర్థాలు సేకరిస్తే కఠిన చర్యలు
- చికెన్, మటన్ షాప్‌ల అసోసియేషన్ ప్రతినిధులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అనధికార మాంస వ్యర్థాల తరలింపుదారులపై చర్యలు తీసుకుంటామని, **మిగతా 3వ పేజీలో**



## విద్యార్థుల కోసం ఇస్రో ప్రత్యేక కార్యక్రమం నిర్వహణ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యార్థుల కోసం యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం పేరుతొ బారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ( ఇస్రో) యువికా-2025 కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సన్నాహేలు చేస్తోంది అందులో భాగంగా దేశ వ్యాప్తంగా 350 విద్యార్థులను ఎంపిక చేసారు.ఎ.పి.నుండి 10 మంది ఎంపిక కాగా పల్నాడు జిల్లా, విజయపురి సౌత్ జిల్లా పరిషత్ పాటశాలలో 9వ తరగతి విద్యార్థి పిల్లుట్ల వెంకట నాగరాజు ఎంపిక అయిన సందర్భంగా బుధవారం స్థానిక కలెక్టర్ కార్యలములోని పి.జి.ఆర్.యస్ హాలులో జిల్లా కలెక్టర్.పి.అరణ్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పి.వెంకట నాగరాజును అభినందించి మరింత ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో జిల్లా విద్యా శాఖాధికారి చంద్ర కళ, విద్యార్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. .

## సంస్థాపన దివాస్ కార్యక్రమం నిర్వహించిన క్రాంతి కుమార్




**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాచర్ల నియోజకవర్గం లోని మాచర్ల పట్టణంలో ఓ కళ్యాణ మండపం నందు బుధవారం బిజెపి సంస్థాపన దివాస్ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ విధివిధానాల గురించి చర్చించడం జరిగింది అని ఆయన మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్టి హనుమంతరావు, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, పాశం మట్టారెడ్డి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవిన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించిన : ఎమ్మెల్యే



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** రెవిన్యూ అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం సమీక్షించారు. స్థానిక కేసీపీ గెస్ట్ హౌస్ నందు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేతో ఆర్డీవో మురళీకృష్ణ, తహశీల్దార్ కిరణ్, ఆర్ఐ, మండల సర్వేయర్లు, విఆర్వోలు భేటీ అయ్యారు. నియోజకవర్గ ప్రజల చిరకాల ఆరోగ్య ఆకాంక్షంగా ఉన్న వందల పడకల ప్రభుత్వాసుపత్రి, వాకింగ్ ట్రాక్ తో కూడిన పార్క్, క్రీడా స్టేడియం, కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఒకే ప్రాంగణంలో అన్నీ ప్రభుత్వ కార్యాలయాలు ఉండేలా చేపట్టబోయే నూతన నిర్మాణాలకు అవసరమైన ప్రభుత్వ భూమిని సమీకరించాల్సిందిగా అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.

## సమస్యల పరిష్కారమే ప్రజా వేదిక లక్ష్యం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నరసరావుపేట ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు అన్నారు.స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ వినతదుల పై తక్షణం స్పందిస్తూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రోడ్లు,కాలువల నిర్మాణం వంటి కనీస వసతుల పై అధికంగా విజ్ఞప్తులు వస్తున్నాయని,గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కనీస వసతులను కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు.గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు.కార్యక్రమంలో కూటమి నాయకులు,ప్రజలు,అధికారులు పాల్గొన్నారు.

# ఎన్‌సిసి - సి - సర్టిఫికెట్ ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత






**నరసరావుపేట మేజర్ న్యూస్ :** 2025వ సంవత్సరానికి గాను ఎన్‌సిసి - సి- సర్టిఫికెట్ పరీక్ష ఫలితాలలో నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల కాడేట్స్ 100% ఉత్తీర్ణత సాధించారాని కళాశాల చైర్మన్ శ్రీ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు తెలిపారు.ఫిబ్రవరి-2025 న ఒంగోలు కేంద్రంగా, గుంటూరు ఎన్‌సిసి గ్రూప్ వారి ఆధ్వర్యంలో జరిగిన సి-సర్టిఫికెట్ పరీక్ష ఫలితాలను ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ ఉమ్మడి ఎన్‌సిసి డైరెక్టరేట్ మంగళవారం విడుదల చేసింది. మొత్తం తమ కళాశాల నుండి 29 మంది కాడేట్స్ హాజరయ్యారని, 100% ఉత్తిర్ణత తో పాటు 19 మందికి ఏ -గ్రేడ్ లు మరియు 10 మంది కాడేట్స్ బి -గ్రేడ్ లు సాధించారని తెలిపారు. ఈ మేరకు కళాశాల యాజమాన్యం కాడేట్స్ కు అభినందన కార్యక్రమం ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు హాజరై, కాడేట్స్ ఉత్తమ ఫలితాలు సాధించటంలో ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ మేడికొండ రాజేష్ బాబు పాత్ర ప్రముఖంగా వుంది అని తెలిపారు.కళాశాల వైస్ చైర్మన్ శ్రీ మిట్టపల్లి చక్రవర్తి మాట్లాడుతూ రోజువారి ప్రణాళిక, సమయపాలన మరియు ఉత్తమ శిక్షణ వలన కాడేట్స్ ఉత్తమ ఫలితాలు సాధించారాని తెలిపారు. కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ ఎన్‌సిసి కాడేట్స్ చదువుని మరియు ఎన్‌సిసి బాలన్స్ చేసుకుంటూ మంచి ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. కళాశాలకు ప్రిన్సిపాల్ డా. ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ న్ సి సి లో నేర్చుకున్న టీం వర్క్, టైం మానేజ్మెంట్, హార్డ్ వర్క్ లాంటి లక్షణాలను భవిష్యత్ లో మంచి ఉద్యోగ అవకాశలు అందిపుచ్చుకోవటంలో ఎంతో దొహధపడతాయి అని వివరించారు. కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. డి. సునీల్ , విభాగధిపతులు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, కాడేట్స్ పాల్గొన్నారు.

# ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో 2025 మహోత్సవం




**ఏ ఎన్ యు / పెదకాకాని, మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఏఎన్యూ మహొూత్సవం 20 25 కార్యక్రమంలో భాగంగా యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఎరాడికేషన్ ఆన్ డ్రగ్స్ అనే అంశంపై ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థులు ఫ్లాష్ మాబ్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈగల్ టీం సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కే. నగేష్ బాబు విచ్చేసి ప్రారంభం అనంతరం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ డ్రగ్స్ నిర్మూలించడానికి ఈగల్ టీం ను ఏర్పాటు చేశారన్నారు. ఇందులో భాగంగా ఏపీ ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ అన్ని విశ్వవిద్యాలయాలలో డ్రగ్స్ ను నిర్మూలించడానికి ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేశారన్నారు. డ్రగ్స్ వలన మన జీవితాలు నాశనం అవుతున్నాయని, వీటికి దూరంగా ఉండాలని కోరారు. వైస్ ఛాన్సర్ ఆచార్య గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్లి జీవితాలు కెరీర్‌ను నాశనం చేసుకోవద్దని బాగా చదువుకొని మంచి అభివృద్ధిని సాధించాలని విద్యార్థులను కోరారు. రిజిస్టర్ ఆచార్య సింహాచలం మాట్లాడుతూ ఈగల్ క్లబ్ మెంబర్స్ మీలోనే ఉంటారని అను నిత్యం మీపై నిఘా ఉంటుందని, స్టూడెంట్స్ డ్రగ్స్ జోలికి వెళ్లకుండా భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని కోరారు. ఈగలు ఎస్పితో కలిసి విశ్వవిద్యాలయ అధికారులు విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు సిబ్బందిచే డ్రగ్స్ ఎరాడికేషన్ పై ప్రతిజ్ఞ చేయించారు. ప్రతిజ్ఞ అనంతరం ఎరాడికేషన్ అండ్ డ్రగ్స్ పై స్కిట్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆచార్య రత్న శిలామని, కళాశాల సహాయ ప్రిన్సిపల్స్ డాక్టర్ యమ్. గోపికృష్ణ డి.చంద్రమౌళి, కన్వీనర్ డాక్టర్ సిహెచ్ రవికుమార్,కో -కన్వీనర్స్ డాక్టర్ యూ సతీష్,డాక్టర్ కె. చైతన్య, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ బి.పూర్ణచంద్ర శేఖర్, డాక్టర్ యుగంధర్, డాక్టర్ సునీత, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎండి తౌసిఫ్ ఆహమ్మద్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నరేంద్ర



**పెదకాకాని,మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలో ఉన్న వాటర్ ప్లాంట్ ను అకస్మాత్తుగా తనిఖీ చేసి గ్రామ ప్రజలకు ఇచ్చే త్రాగునీటి విషయంలో ఎలాంటి ప్రజలు చేయవద్దని అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న ప్రాధన్ ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆర్ అండ్ బి శాఖ వారి రూ. నిధులతో హాస్పటల్ భవనానికి శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షల గ్రామపంచాయతీ నిధులతో సిసి రోడ్లు ప్రారంభం చేసి, హిందూ స్మశాన వాటికకు రూ. 30 లక్షల మండల పరిషత్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం పెదకాకాని కొత్త సగరపాలెంలో రూ. 10 లక్షల గ్రామపంచాయతీ నిధులు, రూ.2.50 లక్షలు మండల పరిషత్ నిధుల నుంచి నూతనంగా నిర్మించిన సిసి రోడ్ ను ప్రారంభించారు. కొత్త సగరపాలెం స్మశాన వాటికలో పొన్నూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముద్రబోయిన సూరిబాబు సొంత నిధులతో తల్లిదండ్రులు అత్తమామల జ్ఞాపకార్థం నిర్మించిన గాజు పూస భవనమును ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల డ్వాక్రా మహిళలకు 128 మందికి ఉమెన్ లైట్ ఎంటర్ప్రైజెస్ క్రింద, ఎస్ హెచ్ జి మహిళలకు వ్యక్తిగత రుణాలు రూ. ఒక కోటి 66 లక్షల చెక్కు, శ్రీ నిధి కింద 1840 మందికి 331 ఎస్ హెచ్ జి గ్రూపులకు రూ. 11 కోట్ల 80 లక్షల చెక్కు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ( ఉన్నతి) క్రింద 78 మందికి ఎస్ హెచ్ జి మొబైల్స్ కు రూ. 41లక్షల 20 వేలు చెక్కు, బ్యాంకు లింకేజీ కింద 681 సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు రూ.74,83,00,000 చెక్కును, 4గురకు ఎస్సీ స్వయం సహాయక సంఘం సభ్యులకు పీఎం అజయ్ 11 ధర ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ, వద్దులేని ఉన్నతి రుణంతో జీవనోపాధి కల్పన కోసం రూ.7 లక్షల చెక్కులను ఎమ్మెల్యే నరేంద్ర అందజేశారు. అనంతరం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 29 మందికి తైవాన్ ప్రేయర్స్, 21 మందికి విత్తనాల గొర్రెలు, 6గురికి తుమ్మ చెక్క గొర్రులు, ఒక్కొక్కరికి రోటవేటరు, మొత్తం రూ.16 లక్షల సబ్సిడీ కలిగిన వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశారు. బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెప్పులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పెమ్మసాని చొరవతో బస్ రూట్ పునరుద్ధరణ

- బస్సు రూట్ పునరుద్ధరించాలంటూ పేరేచర్ల, పెదపలకలూరు ప్రజల విజ్ఞప్తి
- ఆర్టీసీ అధికారులకు సూచించిన పెమ్మసాని




**గుంటూరు, మేజర్ న్యూస్ :** "పెదపలకలూరు, పేరేచర్ల మీదుగా గుంటూరు – విజయవాడ రాకపోకలకు వీలుగా పేరేచర్ల నుంచి పల్లె వెలుగు బస్సు రూట్ ను పునరుద్ధరించండి." అని ఆదేశించిన పెమ్మసాని చొరవతో ఆర్టీసీ అధికారులు పేరేచర్ల నుంచి గుంటూరు – విజయవాడకు ప్రత్యేక బస్సు రూట్ ను పునరుద్ధరించారు. గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ని ఆయన కార్యాలయంలో పేరేచర్ల – పెదపలకలూరు ప్రజలు ఇటీవలే కలిసి వినతులు సమర్పించారు. పేరేచర్ల నుంచి ఆర్టీసీ రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఉద్యోగాలు, పలు వ్యాపారాల నిమిత్తం గుంటూరు, విజయవాడకు రాకపోకలకు వీలుగా సహకారం బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆయా ప్రాంత ప్రజలు ఈ సందర్భంగా పెమ్మసాని ని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన పెమ్మసాని ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి పేరేచర్ల, పెదపలకలూరు, గుజ్జనగుండ్ల, కొరిటెపాడు, లాడ్జి సెంటర్ మీదుగా గుంటూరు – విజయవాడకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. పెమ్మసాని సూచనల మేరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన అధికారులు రోజుకు 15 ట్రిప్పులను నిర్వహించేలా చర్యలు చేపట్టారు. ఆయా బస్సు ట్రిప్పుల సమయాలను కూడా వెల్లడిస్తూ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. రవికాంత్ ఇటీవలే ప్రకటన కూడా నిర్వహించారు. ప్రజా వినతుల మేరకు తక్షణమే స్పందించి, అధికారులను అప్రమత్తం చేస్తూ, బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన పెమ్మసాని చొరవకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధి చట్టాన్ని నీరుగారుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతూ ఈశ్వరరావు పెదకాకాని మండలం కొప్పురావూరు,వెనిగండ్ల గ్రామాలలో ఉపాధి పనులను ఏపిడి శివన్నారాయణ పరిశీలించి, పని ప్రదేశాలో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు గురించి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని మండిపడ్డారు. ఉపాధి చట్టంలో పని చేసిన కూలీలకు 15 రోజులలో కూలి డబ్బులు ఇవ్వాలని,చట్టం చెబుతున్నప్పటికీ చట్టాన్ని అమలు చేయక రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు పనిచేసిన ఉపాధి కూలీలకు డబ్బులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. సంబంధిత డ్వామా పిడి,ఏపీ డిని వివరణ కోరగా నేనేమీ చేయలేను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయకపోవడం వలన మేము ఏమీ చేయలేని పరిస్థితి అని తెలియజేయడం జరిగింది.ఉపాధి కూలీలు రెండు నెలలు పనిచేసిన కూడా డబ్బులు ఇవ్వకపోవడం వల్ల కుటుంబాలు గడవక అప్పు పుట్టక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఉపాధి హామీ కూలీలకు గత రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న నిధులను మంజూరు చేసి పని ప్రదేశ%శీ%లో మౌలిక సదుపాయాలు కల్పించి పని ప్రదేశంలో గుడారాలు వేయించి శీతల పానీయములు, మజ్జిగ అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు . ఉపాధి కూలీలు అంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి చిన్నచూపు తగ్గదని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు రావలసిన డబ్బులను తక్షణమే వారి అకౌంట్లో జమ చేసేటట్లు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కూలీలందర్నీ సమీకరించి భవిష్యత్తు ఉద్యమ పోరాటాలకు సన్నద్ధం చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ. ఉపాధి కూలీలు మేట్లు (మేస్త్రులు) ఏపీ డి.శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో ఆర్.ఓ. వాటర్ ప్లాంట్స్ ప్రారంభం




**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శివాలయంలో భక్తుల సౌకర్యార్థము దివిస్ లేబరేటరీస్ వారి సౌజన్యముతో ఏర్పాటు చేసిన 2 ఆర్.ఓ.వాటర్ ప్లాంట్స్ను శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ బుధవారము ఉదయం ప్రారంభించినారు. దేవస్థానానికి విచ్చేసిన సందర్భమున ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ మేళతాళముతో వేదమంత్రాల నడుమ సాదరస్వాగతం పలికినారు. శ్రీ మల్లేశ్వరస్వామి, శ్రీ భ్రమరాంబ అమ్మవార్ల దర్శనము అనంతరము దివిస్ లేబరేటరీస్ ప్రతినిధులు జి.నగేష్, సి.హెచ్. శ్రీనివాసులు, ఆలయ ఉపకమీషనరుతో కలిసి 2 ఆర్.ఓ.వాటర్ ప్లాంట్స్ వద్ద ప్రత్యేక పూజలు జరిపిన అనంతరము వాటర్ ప్లాంట్స్ను ప్రారంభించి భక్తులకు త్రాగు నీరు అందుబాటులోకి తెచ్చినారు. దివిస్ లేబరేటరీస్ ప్రతినిధులను అభినందించి వారిని ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్యక్రమంలో దివిస్ లేబరేటరీస్ ప్రతినిధులు, ఆలయ అర్చకస్వాములు, సిబ్బంది, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

**మల్లేశ్వరస్వామి వారి నిత్యన్నదానానికి రూ. 1,08,000/-విరాళం**

శ్రీ మల్లేశ్వరస్వామి వారి ఆలయములో నిర్వహించే నిత్యన్నదానానికి పెదకాకాని గ్రామ వాస్తవ్యులు శ్రీ బోయపాటి రామ్మోహనరావు వారి తల్లి గారు లేట్.బోయపాటి లలితకుమారి భర్త. వెంకట్రావు పేరు మీద రూ.1,08,000/-లు విరాళం సమర్పిం చారు. బుధవారం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లే శ్వరస్వామి దర్శనం అనంతరం శాసన సభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ గారి సమక్షంలో ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ గారికి విరాళమును చెక్కు రూపములో అందించినారు. దాత కుటుంబ సభ్యులకు ఆలయ మర్యాదలతో దేవస్థాన సిబ్బంది సత్కరించినారు. అలాగే హైదరాబాదు వాస్తవ్యులు కొందరు సతీష్ ఆలయములో నిర్వహించే నిత్యన్నదానానికి రూ.55, 556/-లు విరాళం సమర్పించారు. ఆలయ ఉపకమీషనరు శ్రీ గోగినేని లీలాకుమార్ గారికి విరాళమును అందించినారు. దాత కుటుంబ సభ్యులకు ఆలయ మర్యాదలతో దేవస్థాన సిబ్బంది సత్కరించినారు.

**వివిధ లైసెన్సు హక్కులకు బహిరంగ వేలము పాటలు**

బుధవారము ఆలయ కళ్యాణమండపములో తలనీలాలు సేకరణ, ఫోటోలు, బొమ్మల షాపులు వగైరా లైసెన్సు హక్కులకు సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలము పాటలు నిర్వహించినారు. పెదకాకాని గ్రూపు దేవస్థానముల కార్యనిర్వహణాధికారి కృష్ణంరాజు పర్యవేక్షణాధికారిగా విచ్చేసినారు. తలనీలాలు పాట వాయిదా వేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.

## హత్యా రాజకీయాలు ఇంకెంత కాలం పిన్నెల్లి?

**- ఎమ్మెల్యే జూలకంటి ఫైర్**



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాచర్ల నియోజక వర్గంలో ఇంకెంత కాలం హత్యా రాజకీయాలు చేస్తావు పిన్నెల్లి? అంటూ స్థానిక శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఫైర్ అయ్యారు. బుధవారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావే శంలో ఆయన మాట్లాడారు. మాచర్ల రూరల్ మండలం లోని పశువేముల గ్రామంలో పిల్లనిచ్చిన మామ, అల్లుడు మధ్య జరిగిన వివాదం నేపధ్యంలో జరిగిన హత్యను మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రాజకీయం చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఈవీఎం పగటకొట్టిన రౌడీకి వైసీపీ పల్నాడు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చారు అని ఎద్దేవా చేశారు. దోపిడికి కాదేది అనర్హం అన్నట్లు వైసీపీ హయంలో దోచుకున్న పిన్నెల్లి .. నేడు శవానంద రాజకీయాల్లో ఆత్మానందం పొందుతున్నారని ఆయన విమర్శించారు. జగన్ రెడ్డి విద్యార్థులకు 4 వేల 200 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలో పెట్టి.., ఫీజు పోరు చేదయం.., రైతులను దగా చేసి.., రైతు పోరు చేయడంలో అంతర్యాయం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. అందుకే ప్రజలు జగన్ రెడ్డి మోసాలను గుర్తించి ప్రజలు .., క్రికెట్ టీంలా 11 మంది ఎమ్మెల్యేలను ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బియ్యంతో పాటు పప్పు ధాన్యాలు సరఫరా

(మొదటి పేజీ తరువాయి)

నాదెండ్ల మనోహర్ ప్రభుత్వంతో చర్చించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తమ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుదారులకు సబ్సిడీ రేట్లలో పప్పు ధాన్యాలు అందించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నిర్ణయం ప్రజలకు అవసరమైన పోషకాహారాన్ని సరసమైన ధరలలో అందుబాటులోకి తీసుకు రావడం, అలాగే ఆర్థిక భారాన్ని తగ్గించడం లక్ష్యంగా మారింది. కాగా ఈ పథకం అమలుపై మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని స్కూళ్ళు ,, హాస్టల్లకు నాణ్యమైన బియ్యాన్ని పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. అలాగే రేషన్ షాపుల ద్వారా చిరుధాన్యాలు సరఫరా చేసేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, దీనిపై కేంద్ర ప్రభుత్వం తో ఇప్పటికే చర్చించినట్లు మంత్రి తెలిపారు.

## అనధికార మాంస వ్యర్థాల తరలింపుదారులపై కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

టెండర్ ద్వారా వ్యర్థాల తరలింపు కాంట్రాక్ట్ పొందిన ఏజన్సీనే సోమవారం నుండి వ్యర్థాలను నిర్దేశిత విధానంలో సేకరిస్తుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో చికెన్, మటన్ షాప్ ల అసోసియేషన్ ప్రతినిధులు, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో రోడ్ల వెంబడి అనధికార చికెన్, మటన్, చేపల విక్రయాలు ప్రజారోగ్యం దృష్ట్యా నిషేధమన్నారు. ప్రజారోగ్య విభాగం నుండి అనధికార విక్రయాలు జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణకు బృందాలను ఏర్పాటు చేస్తామన్నారు. విక్రయదారులు నిర్దేశిత షాప్ లో లైసెన్స్ లు తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే ఆయా మాంస విక్రయ షాప్ ల నుండి వచ్చే వ్యర్థాలను జిఎంసి నుండి టెండర్ పొందిన ఏజన్సీ సోమవారం నుండి పూర్తి స్థాయిలో సేకరణ చేయాలని, సేకరణలో లోపం ఉంటే టెండర్ నిబంధనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, వివిఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ లు, చికెన్ స్టాల్స్ అసోసియేషన్ ప్రతినిధులు కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ఎస్ఆర్ శంకరన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇసుక రీచ్ల ప్రస్తుత స్థితిపై పల్నాడు జిల్లాలో రాబోయే వర్షాకాలం కోసం సుమారు 5.00 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ కోసం ప్రభుత్వ సూచనల పై చర్చించారు. దీని ప్రకారం, పల్నాడు జిల్లాలో డీసిల్టింగ్ పాయింట్లు, మాన్యువల్ ఇసుక రీచ్లు, పట్టాలాండ్ల డీ-కాస్టింగ్ మరియు ఓపెన్ ఇసుక రీచ్ల కార్యకలాపాల ద్వారా 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను సాధించడానికి అవసరమైన చర్యలను తీసుకోనుట పై చర్చించారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## థామస్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**
నరసరావుపేట మండలం రావిపాడుకు చెందిన మొలతోటి థామస్ అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు బుధవారం గ్రామానికి వెళ్లారు. ఈసందర్భంగా థామస్ భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే తనవంతు ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కూటమి నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## ఉద్యమ కెరటం చంద్ర రాజేశ్వరరావుకు 31వ వర్ధంతి నివాళి

**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**
భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సౌమ్య వాది, తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించి నిజాం పాలనకు వ్యతిరేకంగా రైతులు కార్మికుల హక్కుల కోసం పోరాడిన గొప్ప కమ్యూనిస్టు ఉద్యమకారుడు సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, నరసరావు పేట నియోజకవర్గం కార్యదర్శి సిహెచ్ సత్యనారా యణ రాజు అన్నారు. బుధవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చంద్ర రాజేశ్వరరావు సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శిగా 28 సంవత్సరాల పాటు అహర్నిశలు శ్రమించి ఉత్తమ కమ్యూ నిస్టుగా సేవలందించారని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య పాత్ర పోషించారు. కార్మికుల హక్కుల కోసం ఉద్యమించారన్నారు. చంద్ర రాజేశ్వరరావు అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడుగా కూడా పనిచేసి రైతుల తరపున ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. 1974లో సోవియాట్ యూనియన్ అతనికి ఆర్డర్ ఆఫ్ లెనిన్ అనే ప్రతిష్టాత్మక అవార్డును ప్రధానం చేసింద న్నారు. ఇది అతని కమ్యూనిస్టు ఉద్యమం సేవలకు గుర్తింపుగా లభించిందన్నారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు గొప్ప దనంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను శాంతి ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లేవార న్నారు. దళిత, గిరిజన, మైనార్టీ వర్గాలపై దాడులు జరిగితే వెంటనే స్పందించి స్వయంగా వెళ్లేవాడని, ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఐక్య కార్యాచరణ ముందుకు సాగాలని కోరుకునే వాడని తెలిపారు. మానవతావాది అయిన రాజేశ్వరరావు పార్టీ కార్యాలయాలలో పనిచేసే కార్యకర్తలను సైతం ఆప్యాయంగా పలకరించే వాడని కొనియాడారు. అలాంటి



మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వారి అడుగు జాడల్లో నడవాలని యువ కమ్యూని స్టులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, తాడికొండ ఏరియా సెక్రెటరీ ముప్పాళ్ళ శివశంకర్రావు, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా, చావా వెంకటేశ్వరరావు, నడిపినేని వెంకట్రావు, దీనమ్మ, మాధవరావు, కాసా వీరయ్య, కొండలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన కన్నా



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : ఒలంపియాడ్లో ప్రతిభ చూపించిన శ్రీ చైతన్య విద్యార్థులకు సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వారిని వారి తల్లిదండ్రులను అభినందించి సన్మానించి బహుమతులు అందించారు.స్కూల్ విద్యార్థి పఠాన్ సోయబ్ ఇంటర్స్ లెవెల్ టూ ఒలింపియాడ్ పరీక్షలలో ఆల్ ఇండియా గ్రాండ్ ప్రైజ్ సాధించగా లాప్టాప్, ఫస్ట్ ప్రైజ్ సాధించిన జె వై.ఎస్ సింగ్ కి గెలుపొందారు. ఆ విద్యార్థులను ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు మరియు స్కూల్స్ ఏజీఎం అంజయ్య, ఆర్ ఐ అప్పాజీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మారుతీ, ప్రిన్సిపాల్, స్టాఫ్ పాల్గొన్నారు

## సత్తెనపల్లిలో ప్రజాదర్బార్



సత్తెనపల్లి మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ ఏర్పాటు చేశామని మాజీ మంత్రి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు.పట్టణంలోని రఘురామ్ నగర్ కన్నా కార్యాలయం నందు నిర్వహించిన. ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన బుధవారం పాల్గొన్నారు. ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని పరిశీలించి ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఆయా సంబంధిత అధికారులతో సమావేశంలో మాట్లాడి తక్షణమే సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని అధికారులకు సూచించారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం

### ఏపీవో. మధుబాల




దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండల గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు ప్రారంభమైనట్లు ఏపీవో మధుబాల తెలిపారు.ఈ ఏడాది జనవరి ,ఫిబ్రవరి మార్చిలో మిగిలిన పనులు తోపాటు ఏప్రిల్ నుంచి మూడు నెలలపాటు ఉపాధి హామీ పనులు ఉంటాయని మధుబాల తెలిపారు. పంట కాలువలు, సేద్యపు కుంటలు. చెరువులు కుసంబంధించి ఉపాధి కూలీలకు పనులు ఉంటాయని తెలిపారు. జిల్లా నుండి 3600 మంది ఉపాధి కూలీ లచే పనులు చేయించాలని ఉత్తర్వులు ఉన్నప్పటికీ ,ప్రస్తుత తరుణంలో కూలీల కొరత ఉందని మధుబాల తెలిపారు .ఉపాధి హామీ పనికి 3 07 రూపాయలు వేతనం ఇవ్వాలని ఆదేశించినట్టుగా ఆదేశించడం జరిగిందని మధుబాల తెలిపారు. ఉపాధి హామీ పనులు వెళ్లాలనుకునే కూలీలు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా సంప్రదించాలని. మధుబాల తెలిపారు.

### బదిలీపై వెళ్లిన విద్యుత్ అధికారులను సన్మానించిన పరిశ వెంకటేశ్వరరావు



దుగ్గిరాల, మేజర్ న్యూస్. బదిలీపై వెళ్లిన విద్యుత్తు అధికారులను రాయపూడి సిఆర్డిఏ విద్యుత్ భవనం నందు. బుధవా రం సన్మానించి నట్లు అసో సియేటెడ్ రాష్ట్ర అధ్యక్షులు పరిశ వెంకటేశ్వరరావు తెలిపారు. ఎస్ ఇ. పట్నం సుబ్ర హ్మణ్యం, డిప్యూటీ ఈ ఈ అక్కల సత్యనారాయణ ,ఎస్ .ఏ. ఓ. య లవర్తి అజయ్ కుమార్ ల ను విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం అసోసియేటెడ్ రాష్ట్ర అధ్యక్షులు పరిశ. వెంకటేశ్వరరావు సన్మానించినట్లు తెలిపారు.

## బహుజన సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నాగ వంశీ



**వినుకొండ మేజర్ న్యూస్**
వినుకొండ నియోజకవర్గం లోని ఎన్నిక నాడు బహుజన్ సమాజ్ పార్టీ సామాన్య కార్యకర్తగా నేడు బహుజన్ సమాజ్ పార్టీ వినుకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన యువకుడు కంభంపాటి నాగ వంశీ పల్నాడు జిల్లా, వినుకొండ నియోజకవర్గం వినుకొండ పట్టణం పాత క్రిస్టియన్ పాలెం కి చెందిన కంభంపాటి నాగ వంశీ 2018లో బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి పూలే, అంబేద్కర్, కాన్షీరామ్ మార్గంలో నడుస్తూ మాయావతి గారి నాయకత్వంలో పనిచేయాలని బహుజన్ సమాజ్ పార్టీలో చేరి బహుజన సమాజ్ పార్టీ అనుబంధ సంస్థ అయిన బహుజన వాలంటరీ ఫోర్ వినుకొండ పట్టణ కో కన్వీనర్ గా మొట్టమొదటిసారిగా ఎన్నికయ్యారు తర్వాత బహుజన వాలంటరీ ఫోర్స్ టౌన్ కన్వీనర్ గా ఎన్నికయ్యారు మరల వినుకొండ పట్టణ ఉపాధ్యక్షుడిగా 2021 నుండి 2024 వరకు పనిచేశారు జిల్లా మీడియా ఇన్చార్జిగా పనిచేశారు నాదెండ్ల సుబ్రహ్మణ్యం లా కాలేజ్ నందు ఎల్.ఎల్.బి ఫైనల్ చదువుతూ ఈరోజు బహుజన్ సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు వినుకొండ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు అని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నేరెళ్ల రాజు గారు తెలియజేశారు చిన్న వయసులో ఈయన నియామకం పట్ల పలువురు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు మరియు అభినందనలు తెలియజేశారు

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు ప్రారంభం

### - ఎంపీడీవో.ఏ .శ్రీనివాసరావు.



దుగ్గిరాల, మేజర్ న్యూస్.
దుగ్గిరాల మండలంలోని 18 గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులను ప్రారం భించడం జరిగిందని ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు తెలిపారు. ఫిబ్రవరి, మార్చిలో మిగిలిన పనులు చేయ డం జరిగిందన్నారు. ఏడాదికి సంబంధించి ఏప్రిల్ నుంచి మూడు నెలలపాటు పనులు ఉంటాయని , ముఖ్యంగా పంట కాలువలు,సేద్యపు కుంటలు చెరువులు కు సంబంధించి ఉపాధి కూలీల ద్వారా పనులను చేయడం జరుగుతుందన్నారు. జిల్లా నుండి ప్రతిరోజు 3,600 మంది ఉపాధి కూలీలచే పనులు చేయించాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు.

ప్రస్తుతం కూలీల కొరత ఉందని మొక్కజొన్న, జొన్న పంటలకు కూలీలు వెళు న్నారని ప్రతిరోజు 1200 మంది కూలీలు హాజరవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క కూలీకి వారు చేసే పనికి కొలతలు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి కూలికి 30 7 రూపాయలు ఇవ్వాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఉదయం 5:30 నుంచి 10:00 గంటలువరకు పనులు జరుగుతున్నాయ నీ.ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. ఉపాధి హామీ పనుల కోసం కావలసినవారు ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, ద్వారా సంబంధిత పత్రాలను అందించాలని. శ్రీనివాసరావు తెలిపారు.

## నూతన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన

దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండల పరిధిలో మంచి కల పూడి గ్రామం వద్ద డి ఆర్ బి సి నూతన వంతెన నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి సడక్ యోజన పథకం కింద రెండు కోట్ల పదిలక్షల వ్యయంతో 20 మీటర్ల పొడవు గలిగిన నూతన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ షేక్ జబీన్. జెడ్ పి టి సి. అరుణ , గ్రామ. సర్పంచ్ యార్లగడ్డ చంద్ర దుర్గ భవాని హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి టెంకాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఎం .రాము , యే మి నేని కోటేశ్వరరావు, యార్లగడ్డ చిన్న ఏఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న జాతీయ లోక్ అదాలత్




సత్తెనపల్లి మేజర్ న్యూస్: మండల న్యాయ సేవా కమిటీ సత్తెనపల్లి ఆధ్వర్యంలో సత్తెనపల్లి లో ఉన్న అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ ఈనెల పదో తారీకు నిర్వహిస్తున్నామని మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ సివిల్ జడ్జ్ సీనియర్ డివిజన్ వి విజయకుమార్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాజి పడదగిన క్రిమినల్ కేసులు, మనోవర్తి కేసులు, చెక్ బౌన్స్ కేసులు, రెవిన్యూ కేసులు, బ్యాంకు కేసులు, లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించవచ్చునని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని జాతీయ లోక్ అదాలత్ ద్వారా కోర్టులో పెండింగ్ ఉన్న వారి కేసులు రాజీ చేసుకోవాల్సిందిగా కోరారు.

# సమస్యల పరిష్కారమే ప్రజా వేదిక లక్ష్యం





**నరసరావుపేట మేజర్ న్యూస్ :-**

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ వినతదుల పై తక్షణం స్పందిస్తూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రోడ్లు,కాలువల నిర్మాణం వంటి కనీస వసతుల పై అధికంగా విజ్ఞప్తులు వస్తున్నాయని,గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కనీస వసతులను కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు.గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## చంద్ర రాజేశ్వరరావుకు విప్లవ జోహార్లు

పెదకాకాని మేజర్ న్యూస్ :-భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్రనేత పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 31వ,వర్ధంతి సందర్భంగా పెదకాకాని గ్రామ సిపిఐ పార్టీ పార్టీ కార్యాలయం నందు గురువారం వారి



చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు జమీందారీ కుటుంబంలో జన్మించినప్పటికీ ఆనాటి భారత కమ్యూనిస్టు పార్టీ ఆశయాలను అందిపుచ్చుకొన్నారన్నారు. ఆనాటి జమీందారీ వ్యవస్థ పెత్తందారి వ్యవస్థలను ఎదిరించి తన ఆస్తులను సైతం ప్రజలకు పంచి పెట్టారన్నారు. సిపిఐ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై, దున్నేవాడిదే భూమి, పండించేవాడు వాడే ఆసామి అనే నినాదంతో దేశవ్యాప్తంగా భూ పోరాటాలు కొనసాగించారన్నారు. తను సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో అనేకమంది పేదలకు పంట భూములు, బంజర భూములు ఇళ్లస్థలాలకు పంచి ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సిపిఐ చేసిన పోరాటాలలో భాగంగా రాజ భరణాలు రద్దు, బ్యాంకులు జాతీయం చేయటం వంటివి సాధించటం జరిగిందన్నారు. వారు మరణించేనాటికి ఒక వీలునామా రాసి ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆ వీలునామాలో నేను వస్తూ ఏమి తీసుకు రాలేదు పోయేటప్పుడు ఏమి తీసుకుని వెళ్ళటం లేదని, నా పుస్తకాలు లైబ్రరీకి ఇవ్వమని, నా బట్టలు అవసరమైన వారికి ఇవ్వమని, నేను ఎటువంటి ఆస్తులు కూడ పెట్టలేదని తుది శ్వాస వదిలిన మహానీయుడన్నారు. ఆయన ఆశయాల సాధనకు యువతి యువకులు విద్యార్థులు వారి అడుగుజాడలలో నడవాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్, రామిశెట్టి శ్రీనివాసరావు, దర్శి లింగారావు, ఏలియా, మస్తాన్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మేలు జాతి లేగ దూడల ప్రదర్శన

పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామంలో మేలు జాతి లేక దూడల ప్రదర్శన ప్రారంభించిన మండల కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖ అధికారులు, గ్రామ నాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది. గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాస రావు ఆదేశాల మేరకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరిగిన మేలు జాతి లేఖ దూడల ప్రదర్శన నిర్వహించబడటం ద్వారా పాడి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెంద టానికి దోహదపడుతుందని తెలిపారు.





**ప్రదర్శనల ప్రయోజనం:** పశు సంవర్ధక శాఖ ద్వారా నిర్వహించబడే మేలు జాతి లేక దోడల ప్రదర్శనలు, పాడి రైతుల తమ పశువుల పెంపకాన్ని మెరుగుపరుచుకోవటానికి ఆరోగ్యవంతమైన దూడలను పెంచడానికి దోహదపడతాయి. కృత్రిమ గర్భధారణ: పశువుల పెంపకంలో కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి లేక దోడలను పొందవచ్చు. పశువుల పెంపకం పై అవగాహన ప్రదర్శనల ద్వారా వాడి రైతులు పశువుల పెంపకం, గోడల సంరక్షణ, వ్యాధుల నివారణ, పశువుల పోషణ వంటి విషయాల గురించి అవగాహన కల్పించారు.

**ప్రోత్సహకాలు:** మేలు జాతి లేక దూడలను పెంచే రైతులను ప్రోత్సహించడానికి ప్రదర్శనలో బహుమతులు, ఇతర ప్రోత్సకాలు అందించటం జరిగింది.

**ప్రభుత్వ పథకాలు:** ప్రభుత్వం పశువుల పెంపకాన్ని ప్రోత్సహించడానికి వివిధ పథకాలను అమలు చేస్తోంది, వీటిని పాడి రైతుల సద్వినియోగం చేసుకోవాలి.

**ఆరోగ్యవంతమైన పశువుల పెంపకం:** పశువులకు వ్యాక్సిన్లను సమయానికి వేయటం, పశువుల పెంపకంలో పశు వైద్య సిబ్బంది సలహాలు పాటించటం ద్వారా ఆరోగ్యవంతమైన పశువులను, దూడలను పెంచవచ్చు.

**అధిక అభివృద్ధి:** లేగ దోడాలను సంరక్షించడం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పశుసంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు.

**జాగ్రత్తలు :** పశువులకు సోకే వివిధ వ్యాధుల పట్ల రైతులు జాగ్రత్త వహించాలి, ఎందుకంటే వ్యాధుల వల్ల పశువుల పని పాట శక్తి, పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు.

## పోలీసులపై జగన్ వ్యాఖ్యలు సరికాదు

### రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:**



మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ బుధవారం ఆయన విలేకరులతో పేర్కొన్నారు. పోలీసుల బట్టలు ఊడదీస్తానని, వారి యూనిఫామ్ తీయించి ఉద్యోగం లేకుండా చేస్తానని, రాబోయేది తమ ప్రభుత్వం అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదవి పోయిన గందరగోళంలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డికి సెక్యూరిటీ ఇస్తున్నది పోలీసులు అన్న విషయాన్ని మర్చిపోయారా అని ప్రశ్నించారు .ఒక్క నిమిషం వారు తప్పుకుంటే ప్రజల్లో మీరు తిరగ గలుగుతారా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఎవరి పైన విమర్శలు చేస్తే అవి గౌరవప్రదంగా ఉండాలని వ్యక్తిగతంగా విమర్శించకూడదని హితవు పలికారు.

నోరు అదుపులో పెట్టుకో లేని వైసిపి నాయకులు జైలు పాలై అష్ట కష్టాలు పడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇతర రాజకీయ నాయకులను వ్యక్తిగతంగా విమర్శించిన కారణంగానే వైసిపి ఓడిపోయిన విషయాన్ని సురేష్ కుమార్ గుర్తు చేశారు. రాజకీయాల్లో విమర్శలు సుహృద్భావ వాతావరణంలో ఉండాలి గాని వ్యక్తిగతంగా ఉండకూడదని చెప్పారు .ఇప్పటి కూడా జగన్మోహన్ రెడ్డిలో మార్పు రాకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది అన్నారు. ఇదే విధానాన్ని జగన్ కొనసాగిస్తే అతని పార్టీ కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు .

## ప్రభుత్వ గుండె నొప్పి ఇంజక్షన్ ఒక ప్రాణాన్ని నిలిపింది

**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ మండలం పెద కంచర్ల గ్రామ రైస్ మిల్లుకు వద్ద తో విజయవాడ నుండి ఒక లారీ బుధవారం వచ్చింది.లారీ క్లీనర్ శివయ్య కు ఉదయం 8గంటల సమయం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గుండెనొప్పి తో వచ్చారు. చెమటలతో తడిచి, పడిపోయిన పరిస్థితిలో ఉన్నారు. ఆరోగ్య కేంద్రం ఎ న్ మ్ చందోలు నాగవాణి, సి. హెచ్. ఓ.ప్రమీల ప్రాథమిక చికిత్స అందించి హుటాహుటిన నాగవాణి తన సొంత కారులో తానే డ్రైవింగ్ చేసుకుంటూ. వినుకొండ ఏరియా ఆసుపత్రి కి తీసుకొచ్చారు. ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రజయాక్ సిబ్బంది వెంటనే ఈ సి జీ, తీసి రక్త పరీక్షలు బీపీ చెక్ చేసి ప్రభుత్వం అందుబాటులో ఉంచిన 40వేల రూపాయల గుండె నొప్పి ఇంజక్షన్ ఇచ్చి ప్రాణాలను కాపాడారు. అనంతరం ఎ న్ ఎం నాగవాణి విషయాన్ని విజయవాడ లోని బంధులకు సమాచారం అందించి, మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం అంబులెన్సు లో గుంటూరు కు తరలించారు.ఇటీవల ప్రభుత్వం గుండె నొప్పి ఇంజక్షన్ అందుబాటులో ఉంచడం, తక్షణమే వైద్య సిబ్బంది వైద్యం అందించడం తో రోగి తరుపు బంధువులు,పెదకంచర్ల గ్రామస్తులు , మరియు రైస్ మిల్లు ఓనర్ శ్రీనివాసరావు ప్రభుత్వ వైద్య సిబ్బంది కి ధన్యవాదములు తెలిపారు.



# స్థానిక ఎన్నికలకు సంసిద్ధం

## రాజధానికి, పోలవరం నిర్మాణానికి ప్రతి పైసా కేంద్రానిదే
## - వల్లూరు జయప్రకాశ్ నారాయణ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్

గుంటూరు మేజర్ న్యూస్: "త్వరలో జరగనున్న స్థానిక సంస్థల, కార్పొరేషన్ ఎన్నికలకు సంసిద్ధం గా ఉండాలి. బీజేపీ అధికారంలో ఉన్నపటి నుంచి స్కామ్స్ లేని వెల్ఫేర్ స్కీమ్స్ నడుస్తున్నాయి. క్షేత్ర స్థాయిలో ప్రజలకు తెలియ చెప్పాలిసిన బాధ్యత కార్యకర్తలపై ఉంది" అని గుంటూరు వెస్ట్ నియోజక వర్గ కన్వీనర్, వల్లూరు జయప్రకాశ్ నారాయణ అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా జాతీయ పార్టీ పిలుపు మేరకు బుధవారం గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయం, వాజపేయి భవనంలో క్రియాశీల కార్యకర్తల సమావేశం జరిగింది. తొలుత పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ, శ్యాం ప్రసాద్ ముఖర్జీ, భరతమాత చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన వల్లూరు జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ మోడీ పరిపాలనతో ప్రజలకు దగ్గర అయ్యారని, క్రియశీల కార్యకర్తలు, నాయకులు అంది పుచ్చుకోవాలని, ప్రతి ఎన్నిక బీజేపీకి అగ్ని పరీక్ష అని, జాగురూకతతో వ్యవహారించాలని దిశా నిర్దేశం చేసారు. అంబేద్కర్ కుల నాయకుడు కాదని, ఒక్కరి సొత్తు కాదని, జాతీయ నాయకుడు అని, అయన స్ఫూర్తి తో ముందుకు సాగాలని రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ తెలిపారు. మాజీమంత్రి శనక్కాయల అరుణ మాట్లాడుతూ మోడీ విదేశాంగ విధానం, తటస్థ వైఖరి ప్రపంచం దేశాల మన్నలను అందుకుంటున్నదని, మోడీ మనో శక్తి ఈ ప్రపంచాన్ని శాసిస్తున్నదని, విశ్వ గురు స్థానంలో భారత్ ను మోడీ నిలబెట్టారని కొనియాడారు. భారతదేశం ఎన్నికల చరిత్రలో ప్రముఖ నాయకుల మరణం ఎన్నికల సరళిని మార్చివేస్తున్నాయి అని



ఇందిరా, రాజీవ్ మరణాల అనంతరం ప్రజలు భావోద్వేగాలతో ఓటు వేయటంతో ఫలితాలు తారుమారు అయ్యాయని బీజేపీ సీనియర్ నాయకులు కొత్తూరు సుబ్బారావు తెలిపారు. దేశభక్తి అంటే అన్ని వర్గాలు, తరగతుల వారు నిజాయితీతో భాద్యతలు నిర్వహించడమే అని అన్నారు. ప్రపంచంలో కాపిటలిజం, కమ్యూనిసమ్ లకు ధీటుగా జాతీయవాదం ఆలోచనలతో ఈ దేశంలో పుట్టి, ఈదేశంలో పెరిగిన సిద్ధాంతం ప్రాతిపదికన, ప్రజల స్వాభిమానం కోసం ఏర్పడినదే బీజేపీ అని తెలిపారు రామరాజ్య స్థాపనే బీజేపీ లక్ష్యం అని సుబ్బారావు అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు, క్రియాశీల సభ్యుల సమావేశ కన్వీనర్ పాలపాటి రవికుమార్ మాజీ మంత్రి శనక్కాయల అరుణ బీజేపీ సీనియర్ నాయకులు కొత్తూరి సుబ్బారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి యడ్లపాటి స్వరూపరాని, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్రియాశీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తిదాయకం - కేయస్ సామాజిక దృక్పథం

- స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణ రావుకు ఘన సన్మానం




**గుంటూరు మేజర్ న్యూస్ :** సమస్య ఏదైనా సవ్యంగా.. సానుకూలంగా స్పందించడమే తన నైజమని శాసనమండలి మాజీ సభ్యులు కేయస్ లక్ష్మణరావు స్పష్టం చేశారు. ఆ లక్షణమే తనను సామాజిక, రాజకీయ రంగాలకు సంబంధించిన అన్ని వర్గాల వారితో మమేకం చేసినట్లు చెప్పారు. స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు ప్రజా సంఘాలు, పలువురు మేధావులు, విద్యార్థి యువజన సంఘాల నేతలు మాజీ ఎమ్మెల్సీ కేయస్ లక్ష్మణరావును ఘనంగా సత్కరించారు. బుధవారం స్ఫూర్తి ఫౌండేషన్ కార్యాలయంలో రాజకీయాలకు అతీతంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి అధ్యక్షత వహించారు. కేయస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వామపక్ష భావాలతో ముందుకు సాగుతూ సమస్యలపై పోరాడేందుకు ముందు నిలబడడం తనకు అలవాటుగా మారిందని వివరించారు. ఈ క్రమంలోనే గుంటూరులో జరిగిన అన్ని ప్రజోపయోగ పోరాటాల్లో తన వంతు పాత్ర పోషించినట్లు ఆయన వెల్లడించారు. స్ఫూర్తి ఫౌండేషన్ నిర్వహించిన అనేక కార్యక్రమాలలో తాను కూడా భాగస్వామ్యం అయినట్లు ఆయన చెప్పారు. సన్మానాలు, సత్కారాల కోసం కాక సమాజ హితం కోసమే తన పయనం సాగినట్లు తెలిపారు. తనను ఘనంగా సన్మానించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్సీ, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ అధ్యాపకుడిగా వేలాది మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దిన విద్యావేత్త.. అనేక కాంపిటీటివ్ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం ద్వారా ఎందరో నిరుద్యోగులకు ఉజ్వల భవిష్యత్తు అందించిన మేధావిగాశాసనమండలి మాజీ సభ్యులు కేయస్ లక్ష్మణరావు చరిత్రలో నిలిచిపోతారన్నారు. శాసనమండలిలో ప్రజా సమస్యలపై గొంతెత్తిన నిఖార్సయిన రాజకీయ నేత.. పలు అంశాలపై రాజీ లేని పోరాటం చేసిన సామాజిక ఉద్యమకారుడు.. ప్రజలకు ప్రయోజనం చేకూర్చే అన్ని రంగాలలో ఆదర్శవంతమైన పాత్ర పోషించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ, వేలాది మంది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన నిత్య విద్యార్థి కేయస్ లక్ష్మణరావు అని పేర్కొన్నారు. సీపీఐ నగర కార్యదర్శి మాల్యాద్రి, సీపీఎం నగర కార్యదర్శి నళినీకాంత్ , సమావేశంలో అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బందా రవీంద్రనాథ్, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధి గోరంట్ల వెంకట్రావు, నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ధనుంజయరెడ్డి, సీపీఎం నేత భారవి, విశ్రాంత ప్రధాన అధ్యాపకులు డిఎఆర్ సుబ్రహ్మణ్యం, ముత్యం, పెద్ద సంఖ్యలో కార్పొరేటర్లు, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులు, పలు విద్యార్థి, యువజన సంఘాల నేతలు పాల్గొన్నారు.

## వీధికుక్కలకు వ్యాక్సినేషన్ అవసరం
## - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:



గుంటూరు నగరంలో వీధికుక్కల కుటుంబ నియంత్రణ, యాంటీ ర్యాబీస్ వ్యాక్సినేషన్ అత్యావశ్య కమని, అందుకు జంతు ప్రేమికులు సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో జంతు ప్రేమికులు, పశుసంవర్ధక శాఖ, జిఎంసి ప్రజారోగ్య శాఖ అధికారులతో ఏబిసి నిర్వహణపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వీధి కుక్కల కుటుంబ నియంత్రణ, సంక్షేమానికి సుప్రీం కోర్ట్ జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తామన్నారు. నగరంలో వీధి కుక్కల సమస్యలపై ప్రజల నుండి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయని, ఇటీవల ఇద్వా నగర్ లో కుక్క దాడిలో ఐజాక్ అనే బాలుడు కూడా మృతి చెందడం భాదకరమన్నారు. ప్రస్తుతం నగరంలో పశుసంవర్ధక శాఖ లెక్కల మేరకు 35 వేలకు పైగా వీధి కుక్కలు ఉన్నాయని, వీటికి నగరపాలక సంస్థ ఏటుకూరు రోడ్ లోని ఏబిసి చేస్తుండగా కొందరు జంతు ప్రేమికుల పేరుతో లేవనెత్తిన ఫిర్యాదుల మేరకు తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందన్నారు. కేంద్ర బృందం పరిశీలన అనంతరం వారు సూచనల ప్రకారం తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏబిసి ఆపరేషన్లు వెంటనే పునఃప్రారంభం చేయడానికి పశుసంవర్ధక శాఖ నుండి 5 మంది వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లను నియమించిందన్నారు. స్టేరిలైజేషన్ చేసిన కుక్కలను అదే ప్రాంతంలో వదిలేలా, చేసిన వాటికీ ప్రత్యేక ట్యాగ్ లు ఏర్పాటు చేస్తామన్నారు. సదరు కార్యకలాపాలను జంతు ప్రేమికులు కూడా నేరుగా పరిశీలించవచ్చని, వారికి కొంత పారితోషికం కూడా ఇస్తామని తెలిపారు. అలాగే ఏబిసి నిర్వహణపై తగిన ప్రతిపాదనలు కూడా అందించవచ్చన్నారు. అనంతరం జంతు ప్రేమికులు చెప్పిన అంశాలను, ఫిర్యాదులపై కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సమస్య పరిష్కారం చేసుకుంటూ, ఏబిసి నిర్వహణ చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, పశుసంవర్ధక శాఖ నుండి డాక్టర్ చక్రవర్తి, ఈశ్వరరెడ్డి, జిఎంసి విఏఎస్ డాక్టర్ వెంకటేస్వర్లు, జంతు ప్రేమికులు ప్రదీప్ జైన్, తేజోవంత్, రాజ్యలక్ష్మీ, సంపూర్ణ, ఎస్ఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ హెూటల్స్ లో తనిఖీలు



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

కమిషనర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ మరియు జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు నరసరావుపేట పట్టణంలో వివిధ హెూటల్స్ లో తనిఖీలు చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. హెూటల్స్ లో ఫుడ్ కలర్ మరియు టెస్టింగ్ సాల్ట్ నిషేధమని తెలిపారు. వివిధ హెూటల్స్ లో శాంపిల్స్ ను తీసుకొని హైదరాబాద్ లేబర్ కి పంపిస్తామని తెలిపారు. ల్యాబ్ లో రిజల్ట్ ప్రకారం ఎవరైతే టెస్టింగ్ సాల్ట్ కలర్స్ వాడుతున్నారో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నిందితుల కోసం ప్రత్యేక బృందం గాలింపు

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:**



నకరికల్లు మండలం కండ్లకుంట గ్రామానికి చెందిన రాజేష్ అనే వ్యక్తిని జర్మనీ దేశానికి పంపిస్తామని మోసపూరిత వాగ్దానాలు చేసిన అదే గ్రామానికి చెందిన జడ గణేష్ తెలంగాణ కి చెందిన కట్టా స్వామి అనే ఇద్దరు వ్యక్తులు రాజేష్ వద్ద నుండి పలు దఫాలలో డబ్బును తీసుకొని అతనిని జర్మనీకి పంపించకుండా మోసం చేశారు. రాజేష్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్పీ ని కలిసి అతని సమస్యను తెలియపరచడం జరిగినది. గౌరవ ఎస్పీ ఆ సమస్యను నకరికల్లు పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయగా, నకరికల్లు పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 65/2025, యు/స్ 318 (4) బి న్ స్ కేసు నమోదు చేయడం జరిగినది. నిందితుల కోసం ప్రత్యేక బృందం గాలింపు చర్యలు చేపడుతుంది. త్వరలోనే నిందితులను పట్టుకొని బాధితుడికి న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇచ్చారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

పిడుగురాళ్ల మేజర్ న్యూస్: పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్టీసీ డిపో సమీపంలో గల సాయి వృద్ధాశ్రమం నందు గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని వృద్ధాశ్రమ అధ్యక్షులు ఆత్మకూరు నరసింహ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు.



ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ ధూళిపాళ్ల వారిచే వైద్య పరీక్షలు నిర్వహించబడునని, కంటి శుక్లాలు, నీటి పొరలు, నీరు రు కాసులు మొదలగు వాటికి సీనియర్ వైద్యులచే పరీక్షలు నిర్వహించబడును ఈ పరీక్షలలో కంటి ఆపరేషన్ అవసరమైన వారికి ధూళిపాళ్ల ఐ హాస్పిటల్ నందు ఆపరేషన్ ఉచితంగా చేయించబడునని తెలియజేశారు. వైద్య పరీక్షలకు హాజరయ్యే ప్రజలు తమ వెంట ఆధార్ కార్డు తప్పనిసరిగా తెచ్చుకోవాలని తెలియజేశారు. కంటి పరీక్షలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పిడుగురాళ్ల శ్రీ సాయి వృద్ధాశ్రమం సేవా సంస్థ ఆర్టీసీ డిపో సమీపమున నిర్వహించబడతాయని తెలియజేశారు.

## 10వ తరగతి మూల్యాంకనం షెడ్యూల్ ప్రకారమే పూర్తి చేశాం
## జిల్లా విద్యాశాఖాధికారిణి. సి.వి.రేణుక



**గుంటూరు మేజర్ న్యూస్ :** పదోవ తరగతి మూల్యాంకన ప్రక్రియ గుంటూరు నగరంలోని స్టాల్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశించిన షెడ్యూల్ ప్రకారం ప్రశాంతంగా ముగించి నట్లు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారిణి. సి.వి.రేణుక తెలియ జేశారు. కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్, గుంటూరు వారి ఆదేశాల మేరకు వివిధ శాఖాధిపతుల సహాకారంతో మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు. అసిస్టెంట్ కమీషనర్, ప్రభుత్వ పరీక్షల విభాగము, కార్యాలయ ఐ.టి. సెల్ సిబ్బంది, బార్ కోడింగ్ అధికారులు, అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్లు, అసిస్టెంట్ ఎగ్జామినర్లు, స్పెషల్ అసిస్టెంట్లు, తదితరులందరి సమష్టి కృషితో మూల్యాంకన ప్రక్రియ సాఫీగా సజావుగా పూర్తిచేసినట్లు సి.వి.రేణుక ఒక ప్రకటనలో ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి : సిపిఎం




**నరసరావుపేట మేజర్ న్యూస్:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వంట గ్యాస్ రూ 50 పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం నరసరావుపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్టేషన్ రోడ్డులోని గాంధీ పార్క్ వద్ద గ్యాస్ సిలిండర్ తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం సిలిండర్ పై రూ 200, పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించి ఓట్లు వేయించుకొని 3వ సారి అధికారం చేపట్టిన బిజెపి ప్రజలకు ఇచ్చిన మాట తప్పిందని దశల వారీగా గ్యాస్ ధరలు పెంచుతూ రాయితీలు ఎత్తివేసి రూ 900 చేసిందని విమర్శించారు. పార్లమెంటులో ప్రజలకు అనుకూలంగా చేయాల్సిన చట్టాలకు, వ్యతిరేక చట్టాలు చేస్తుందన్నారు. బడా పారిశ్రామిక వ్యక్తులకు ఊడిగం చేస్తున్న నరేంద్ర మోడీ గ్యాస్ సిలిండర్ పై రూ 50 పెంచడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత గ్యాస్ అంటూ ఊదరగొట్టినా అనేక షరతులతో ఉచిత గ్యాస్ అందకుండా పోతుందన్నారు. ప్రజలు, రైతులు, కార్మికులు గ్యాస్ సిలిండర్ కొనే పరిస్థితిలో లేరని మళ్ళీ కట్టెల పొయ్యి మీద వంట చేసుకునే దుస్థితికి చేరిందని విమర్శించారు.ఇప్పటికే ఒక వైపు గిట్టుబాటు ధరలు లేక మరో వైపు పెరిగిన నిత్యావసర ధరలతో సతమతమవుతున్నారన్నారు. ఇప్పటికే వంట గ్యాస్ భారంగా భరిస్తున్న ప్రజలకు అదనపు భారం మరింత సమస్యలను తెచ్చిపెడుతుందన్నారు. మరొక మారు గ్యాస్ పై భారం మోపడంతో ప్రజలు తల్లడిల్లితున్నారని కూలీ నాలీ చేసుకుని బతికే పేద ప్రజలలో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు డి.శివకుమారి, టి పెద్దిరాజు , నాయకులు కామినేని రామారావు, సయ్యద్ రబ్బాని, షేక్ మస్తాన్ వలీ, డి సుభాష్ చంద్రబోస్, షేక్ ఖాసీం, మిరపకాయల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం పాటిస్తే అధికారులపై చర్యలు తప్పవు

## - ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే జూలకంటి..



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**ప్రజల సమస్యలపై అధికారులు స్పందించకుంటే కఠిన చర్యలు తప్పవని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి హెచ్చరించారు. బుధవారం వెల్దుర్తి మండలంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి సుమారు 80 ఫిర్యాదులు అందగా, వాటిలో అధికభాగం గత ఐదేళ్ల గత ప్రభుత్వ పాలనలో చోటుచేసుకున్న భూకబ్జాలు, లంచాలు, దోపిడీలు, దౌర్జన్యాలకు సంబంధించినవిగా గుర్తించారు. ప్రతి ఒక్క ఫిర్యాదును సీరియస్‌గా పరిశీలించి, చట్టబద్ధంగా పరిష్కరిస్తామని జూలకంటి హామీ ఇచ్చారు.రూ.200 కోట్ల భూదందా భగ్నం చేయాల్సిన అవసరం ఉంది. కండ్లకుంట గ్రామానికి చెందిన వీధుల శ్రీను తన ఫిర్యాదులో, వైసీపీ నేత ఒకరు తన పొలాన్ని తనకు తెలియకుండానే బ్యాంకులో తాకట్టు పెట్టి రూ.4.50 లక్షల రుణం తీసుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే, గడచిన ఐదేళ్లలో రెవిన్యూ శాఖ మరియు బ్యాంకు అధికారుల కుమ్మకంతో దాదాపు రూ.200 కోట్ల భూదందా జరిగింది అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**అధికారుల దుష్ప్రవర్తనకు స్వస్తి..**

ప్రజాదర్బార్‌లో ఆయన అధికారులను హెచ్చరిస్తూ, న్యాయపరమైన ప్రజా సమస్యలపై సంబంధిత శాఖలు వేగంగా స్పందించాలి. ప్రతీ ఫిర్యాదుపై ప్రాథమిక దశలోనే పరిశీలన జరిపి, సమస్యను పరిష్కరించాలి. లేకపోతే నేరుగా తానే చర్యలకు దిగుతానని వెల్లడించారు.

**సుపరిపాలనే లక్ష్యంగా చర్యలు..**

ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా ప్రయోజన కార్యక్రమాలు ప్రజల వరకు చేరేలా చూడాలని, ప్రభుత్వపరమైన చిక్కులు తొలగించేందుకు అధికారులు ముందడుగు వేయాలని ఆయన సూచించారు.

# లక్ష్మీ నరసింహస్వామి పార్కును ప్రారంభించిన మంత్రి లోకేష్

## త్వరలో రూ.9కోట్లతో టిడ్కో పార్కు అభివృద్ధి పనులు






మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి ఎస్ఎల్ఎన్ కాలనీలో అభివృద్ధి చేసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి పార్కు(ఎస్ఎల్ఎన్ పార్క్)ను మంత్రి నారా లోకేష్ బుధవారం సాయంత్రం ప్రారంభించారు. 0.35 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ పార్క్ ను రూ.1.06 కోట్లతో అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా లోకేష్ స్థానికులతో మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో దాదాపు 30కి పైగా పార్కులు, చెరువులను దశలవారీగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు.

మంగళగిరిలోని టిడ్కో పార్క్ ను రూ.9 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించాం, ఇందుకు సంబంధించిన పనులను కూడా ఈనెలలోనే ప్రారంభిస్తామని చెప్పారు. నులకపేట, చినకాకానిలో లేక్ పార్కులను కూడా అభివృద్ధి చేసి వాకర్స్ కి అందుబాటులోకి తెస్తామని లోకేష్ తెలిపారు. ఏపి పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య , ఏపి ఎంఐడిఎస్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టిటిడి బోర్డ్ చైర్మన్ తమ్మిసెట్టి జానకి దేవి, టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు , దామర్ల రాజు, పడవల మహేష్, భోగి వినోద్, కందుల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన జిల్లా సమగ్ర శిక్షా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి డి .అనిల్.



దుగ్గిరాల, మేజర్ న్యూస్ .పాఠశాల పున ప్రారంభం రోజే ప్రభుత్వ పాఠశాలలో చదివే ఒకటి నుండి 10 తరగతి లోని విద్యార్థిని ,విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ,మూడు జాతుల ఏకరూప దుస్తులు, బూట్లు, బ్యాగ్ తదితరు వస్తువులు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా సమగ్ర శిక్షా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి దార్ల అనిల్ దుగ్గిరాల లోని జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. దుగ్గిరాల మండలంలో ఏర్పాటుచేసిన స్టాక్ పాయింట్ తనిఖీ లో. భాగంగా బాలుర పాఠశాల.ను సందర్శించి విద్యార్థులకు అందించాల్సిన వస్తువుల భద్రత, పంపిణీ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ బెల్లంకొండ చక్రవర్తి, మనబడి ,మన భవిష్యత్తు అసిస్టెంట్ ఇంజనీర్ సిహెచ్ .నాగేంద్ర, మండల విద్యాశాఖ అధికారి కె. లక్ష్మీనారాయణ ,ఎం. ఆర్. సి .సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్ యు ను సందర్శించిన యూనివర్సిటీ మలేసియా కేలాంటాన్ ప్రతినిధి డాక్టర్ ముహమ్మద్ బిన్ మన్సూర్



తాడేపల్లి, మేజర్ న్యూస్: యూనివర్సిటీ మలేసియా కేలాంటాన్ లోని బయొటెక్నాలజీ విభా గానికి చెందిన డాక్టర్ ముహమ్మద్ బిన్ మన్సూర్ బుధవారం నాడు స్థానిక వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీని సందర్శించారు. కెఎల్ యూనివర్శిటీ లోని పరిశోధనా బృందంతో చర్చలు జరిపారు. అనంతరం వారు కెఎల్ యూనివర్శిటీ లోని బయోటెక్నాలజీ చదువుతున్న విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు గల పరిశోధనశాలలు, పరిశోధిస్తున్న వైజ్ఞానికులను కలిగివున్న కేఎల్ యూనివర్సిటీ తో పరిశోధన, పరస్పర సహకారం కోరుతూ తమ యాజమాన్యం ఇక్కడకు తమను పంపడం జరిగిందని డాక్టర్ ముహమ్మద్ అన్నారు. పరస్పర సహకారం కోరుతూ ఒక సుహృద్భావ వాతావరణంలో జరిగిన చర్చల ద్వారా ఉమ్మడి పరిశోధనలు చేయాలని ఉభయులూ సంకల్పించుకున్నామని, త్వరలో ఒప్పందం చేసుకోవాలని ఉమ్మడి కార్య కలాపాలను విస్తృతం చేయాలని నిర్ణయించుకున్నామని బయో టెక్నాలజీ విభాగ అధిపతి డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కెఎల్ యు అంతర్జాతీయ సంబంధాల డీన్ డాక్టర్ ఎం. కిషోర్ బాబు, డైరెక్టర్ విజయ్ మారుతి, బయో టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ వి.ప్రవీణ్ కుమార్, ప్రొఫెసర్ ఆరిఫుల్లా బయోటెక్నాలజీ విభాగపు ఆచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచం






పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు, బాలికల భద్రత కొరకు శక్తి యాప్ (శక్తి యాప్) ను ప్రవేశపెట్టడం జరిగింది. కావున ఈ రోజు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నరసరావుపేట సింధు స్కూల్ నందు విద్యార్థులకు అవేర్నెస్ కార్య క్రమం నిర్వహించడం జరిగింది. అదే విధంగా పల్నాడు జిల్లా లోని ముఖ్యమైన కూడళ్లలో కరపత్రాలు పంచి వాటి ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, మరియు ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని కావున పల్నాడు జిల్లాలో ప్రతీ ఒక్క మహిళ,గృహిణిలు విద్యార్థినిలు, బాలికలు వారి యొక్క ఫోన్ల నందు ఈ శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం, సహకారం పొందాలని మరియు సెల్ఫ్ డిఫెన్స్ (స్వీయ రక్షణ) గురించి నరసరావుపేట 1వ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై అరుణ తెలిపారు.ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్.ఓ.ఎస్ బటన్ ప్రెస్ చేస్తే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ నకు డయల్ 112 నెంబరుకు చేరుతుందని వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.



## గుంటూరు తూర్పులో అభివృద్ధి మంత్రం

- 1.20 కోట్ల రూపాయల తో సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన
- ఐదేళ్లలో కాలనీలు అధ్వానంగా మారాయని మండిపాటు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో గత ఐదేళ్ల కాలంలో అధ్వానంగా మారిన రోడ్ల, సీసీ డ్రైయిన్లను కేవలం 9 నెలల కాలంలోనే అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని లాలాపేట గంటలమ్మ చెట్టు వద్ద, సంగడిగుంట చెక్కల బజార్ మసీద్ సెంటర్ వద్ద, రెడ్ల బజార్ నాలుగో లైన్ లో 1.20 కోట్ల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో వైసీపీ పాలనలో కనీసం మురుగు కాలవలు కూడా నిర్మించలేదని, దీంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మురుగు అధ్వానంగా ఉన్న కారణంగా దోమలు విజృంభించి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని వివరించారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి వీధిలోనూ రోడ్ల నిర్మాణానికి, కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇన్‌చార్జ్ మేయర్ షేక్ సజీలా, డివిజన్ అధ్యక్షులు సూరె శ్రీనివాస్, రాథం శెట్టి జగన్, పుట్టగంటి వెంకటేశ్వరావు, మీరావలి, హరికృష్ణ, పాటిబండ్ల శీను, కోటేశ్వరరావు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిఎంఎస్ఎంఎస్ కార్యక్రమం విజయవంతం చేశాం

**బొల్లాపల్లి డాక్టర్ శంకర్ నారాయణ వెల్లడి**



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం లోని బొల్లాపల్లి గ్రామంలో ప్రభుత్వ హాస్పటల్ నందు ప్రధానమంత్రి సురక్షిత్ మంత్రిత్వ అభియాన్ అనే కార్యక్రమాన్ని విజయవంతంగా బొల్లాపల్లి డాక్టర్ శంకర్ నారాయణ వినూత్నంగా బుధవారం విజయవంతంగా నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ ఒక ముఖ్య ఉద్దేశం తల్లి బిడ్డలకు సంబంధించిన మరణాలను తగ్గించటమే ఈ కార్యక్రమం దోహదపడుతుందని చెప్పారు. దీని ముఖ్య ఉద్దేశాలను వివరించారు. ఇందులో భాగంగా తల్లికి బిడ్డకు రక్త పరీక్షలు నిర్వహిస్తామని వాళ్ల ఆహారపు అలవాట్లు వాళ్ల బరువు కడుపులో ఉన్న బిడ్డకు సంబంధించిన ఆహారపు అలవాట్లు వాళ్ళ ఆరోగ్యానికి తగినట్లు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అన్ని పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న వాళ్లకి ఇంజక్షన్స్ ఇస్తామని వెల్లడించారు. బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్స్ చేయటం జరుగుతుందన్నారు. అదేవిధంగా బ్లడ్ లిస్టులు కూడా చేస్తామని ఎన్సిసి చెక్ అప్ ఇలాంటివి మొత్తం తల్లికి బిడ్డకు చేసి వాళ్ళని ఆరోగ్యంగా ఉండేలా చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లేడీ డాక్టర్ వినూత్న మాట్లాడుతూ నెలలో నాలుగు నుంచి ఆరు రోజులు గర్భిణీ స్త్రీలను పిలిపించి చెకప్ చేసి పంపిస్తామని డాక్టర్ తెలియజేశారు. డెలివరీ సమయంలో మాతృ శిశువులను మరణాల యొక్క సంఖ్య తగ్గించడానికి ముందు నుంచే జాగ్రత్తలు తీసుకుంటూ వాళ్లపైన ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని బేబీ ఆరోగ్య పరిస్థితి సక్రమంగా ఉంచడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చాలా దోహదపడతాయని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల తల్లికి పుట్టబోయే బిడ్డకి ఎలాంటి ప్రమాదాలు తలెత్తవని వినూత్న తెలిపారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి 60 మంది మాతృమూర్తులు వచ్చారని వాళ్ళందరికీ ఆరోగ్యపరమైన పరీక్షలు నిర్వహించారు. తరువాత డాక్టర్ సొంత డబ్బుతో వాళ్లకి భోజన సదుపాయాలు ఏర్పాటు చేసి డాక్టర్ మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రధానమంత్రి సురక్షి త్ మాతృత్వ అభియాన్ ఈ ప్రోగ్రాం ను ఉద్దేశించి బుధవారం 70 మంది రాగా 45 మంది మార్నింగ్ 30 మంది సాయంత్ర సమయంలో విచ్చేస్తున్నారని డాక్టర్ తెలియజేశారు.

### ఆరోగ్య పరీక్షలు చక్కగా చేస్తున్నారు



నా పేరు రాణి నేను ప్రతినెలా బొల్లాపల్లి పిఎస్‌కి చెకప్ నిమిత్తం వస్తాను ఇక్కడ డాక్టర్ ఆరోగ్య పరిరక్షణ కోసం చక్కగా పరీక్షలు చేస్తున్నారన్నారు. దీంతోపాటు పలు రక్త పరీక్షలు నిర్వహించి మహిళల ఆరోగ్యం కోసం పలు సూచనలు చేస్తున్నారు. ఇలాంటి డాక్టర్లు ఉండటం మాకు చాలా ఆనందదాయకంగా ఉంది.

### ప్రతినెలా క్యాంపునకు వస్తున్నాం



నా పేరు భాగ్య భాయి ఎంపీటీ గుమ్మంపాడు నుంచి వచ్చాను. ప్రతినెలా ఈ క్యాప్కు వస్తున్నామని చెప్పారు .ఇక్కడ మాకు బీపీ హైటు వెయిట్ చెక్ చేసి బాగా చూస్తున్నారు. ఏదైనా సమస్య ఉంటే ఇక్కడ డాక్టర్లను సంప్రదిస్తే వారు తక్షణమే స్పందిస్తున్నారు. ఆరోగ్యానికి సంబంధించి తమకు పలు సూచనలు చక్కగా చేస్తున్నారు. ఎలాంటి ఆహార నియమాలు పాటించాలో కూడా డాక్టర్ శంకర్ నారాయణ, డాక్టర్ వినూత్న మహిళలకు వివరిస్తున్నారు. హాస్పటల్ సిబ్బంది సహకారం చక్కగా ఉందని చెప్పారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

**పి. బాలు ( చిన కొండయ్య )**
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు ( చిన కొండయ్య ) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధాపుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
జి.హిరన్మాయి( కన్నల్ ) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ – చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 99493352147
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
సి.హెచ్.ప్రసాద్ – గుంటూరు సిటీ రిపోర్టర్ సెల్ : 8125309319
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
జి.బాలాజీ – తాడికొండ రిపోర్టర్ సెల్ : 9603424824
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.